



కెరటం

బుధవారం, 22 మార్చి 2023 పేజీలు 08

# దేశం మొత్తానికే
# చిచ్చుపెట్టే పార్టీ బిజెపి



- మనుషుల మధ్య ఐక్యతను చెడగొట్టే దుర్మార్గపు కుట్ర బిజెపి
- అగ్రకుల అవకాశాలు ఊడిపోతాయని
- బిజెపి బీసీ లెక్కలు తీయడం లేదు
- హిందువుల పార్టీ ఎలా అవుతుందో చెప్పాలి
- బీసీల జనాభా లెక్కలు ప్రకటించాలని డిమాండ్
- జన చైతన్య యాత్ర పాల్వంచ సభలో తమ్మినేని

2



4

## యువత దేశ ప్రగతిలో
# భాగస్వామ్యం కావాలి

- అన్ని రంగాలలో యువత ముందు ఉండాలి
- వివేకానంద, అబ్దుల్ కలాంల స్ఫూర్తితో అడుగులు వేయాలి
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి
- నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్

## కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న
# మోడీని సాగనంపుదాం..

- మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవాలి
- సిబిఐ ఈడి లు మోడీకి పెంపుడు కుక్కల మారాయి
- జిల్లా విస్తృత సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

3








# దేశం మొత్తానికే చిచ్చుపెట్టే పార్టీ బిజెపి

- మనుషుల మధ్య ఐక్యతను చెడగొట్టే దుర్మార్గపు కుట్ర బిజెపి
- అగ్రకుల అవకాశాలు ఊడిపోతాయని
- బిజెపి బీసీ లెక్కలు తీయడం లేదు
- హిందువుల పార్టీ ఎలా అవుతుందో చెప్పాలి
- బీసీల జనాభా లెక్కలు ప్రకటించాలని డిమాండ్
- జన చైతన్య యాత్ర పాల్వంచ సభలో తమ్మినేని





**శామ్, మార్చి21(కెరటం ప్రతినిధి)**

దేశంలో మిగతా పార్టీ లాగా బిజెపి సాధన పార్టీ కాదని, దేశంలో వాటిలో ప్రజలకు కొంత మేలు చేసే పార్టీలు ఉన్నాయి మోసాలు చేసే పార్టీలు ఉన్నాయని మేలు మోసం చేయడం చిన్న విషయం కాగా దేశం మొత్తానికే ఇచ్చి పెట్టే సిద్ధాంతం బిజెపి పార్టీని అని మనసుల మధ్య ఐక్యతను చెడగొట్టి దుర్మార్గమైన కుట్ర బిజెపి సిద్ధాంతంలో ఉందని అందుకే బిజెపి నీ మతోన్మాదం పార్టీ అంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బిజెపి మతోన్మాదం కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర మంగళవారం పాల్వంచకు చేరుకుంది. యాత్ర బృందానికి పార్టీ శ్రేణులు నాగారం బ్రిడ్జి దగ్గర ఘన స్వాగతం పలికారు. అనంతరం వందలాది ద్విచక్ర వాహనాలతో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. బిజెపి అంటే హిందువుల పార్టీ అని అనుకుంటున్నారు చాలా తప్పు హిందువుల కోసం పోరాడే పార్టీ కాదు బిజెపి అగ్రకులాల మేలు కోరుతుందని, అగ్రకులాల రాజ్యం కోరుతుందని అన్నారు. బ్రాహ్మణుల ఆధిపత్యం కోరుతుందని బ్రాహ్మణులు అంటే బ్రాహ్మణ సిద్ధాంతం బ్రాహ్మణులందరూ చెడ్డ వారిని కాదు మనలో కూడా విప్లగాలు ఉన్నారు బ్రాహ్మణ కులాన్ని ఏమి అనక్కర్లేదు బ్రాహ్మణ భావజాలం తరతరాలుగా హిందూ దేశాన్ని భారతదేశాన్ని ఆధిపత్యంలో పెట్టుకొని బ్రాహ్మణ వాద సిద్ధాంతం అనువాద సిద్ధాంతం పురాతన ధర్మశాస్త్రుల పేరుతో కులాలను కట్టడి చేసే సిద్ధాంతం అన్నారు. మాదిగలు చెప్పులే కుట్టాలి కుమ్మరి వాళ్ళు గుండెలే చేయాలి ఆ కులంలో పుట్టినవాడు ఆ కులవృత్తి చేయాలి తప్ప చదవకూడదు ఆస్తి ఉండకూడదు ఇంజనీర్ కాకూడదు పేపర్స్ కాకూడదు తప్పుడు సిద్ధాంతం బిజెపి పార్టీని అన్నారు. హిందూ కులాల్లో అత్యధికులు బీసీలను అందులో ఎంబీసీ బీసీలకు రిజర్వేషన్లు ఉందా లేదు అన్న ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కుతున్నాయి పేదరికంలో ఉన్న బీసీలు ఉన్నారు 53% ఉన్న వీరందరికీ ఎందుకు రిజర్వేషన్ దక్కడం లేదని అందుకు కారణం బీసీలకు జనాభా లెక్క లేదని అన్నారు ఎస్సీ ఎస్టీలు అయితే రాసుకుంటారు అడిగి అదే బీసీలు అయితే ఏ కులమని అడగరు అడగాలని ప్రభుత్వం నిర్ణయం చేయలేదు అందుకే సిపిఎం సిపిఐ వామపక్షాలు కాంగ్రెస్ ఇతర పార్టీలు అన్నీ కూడా బీసీలకు జనాభా లెక్కలు చేయాలని ఏ కులం వారు ఎంతమంది ఉన్నారు లెక్కలు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. అయినా ప్రభుత్వం చేయడం లేదన్నారు. ఇది బిజెపి ప్రభుత్వం మోడీ చేయాల్సిన పని చేయకపోగా పార్లమెంట్లో ఈ ప్రశ్న అడిగితే మేము లెక్కలు తీయదల్చుకోలేదని ఘర్షణలు జరుగుతాయని సాకులు చెప్పడం దుర్మార్గమ న్నారు. దీని అర్థం ఏంటంటే బీసీలు లెక్క తేలితే మా వాటా ఎంత మాకు రిజర్వేషన్ ఇవ్వరా అని అడుగుతారని దాంతో అగ్రకులాల పదవులు ఆస్తులు అవకాశాలు ఊడిపోతే అని భయంతో బిజెపి వాళ్లు ఈ పని చేయడం లేదని అన్నారు. బీసీల రిజర్వేషన్ జనాభా లెక్కలు తిరస్కరించే పార్టీ హిందువులకు మేలు చేసే పార్టీ ఎలా అవుతుందని అనే ప్రశ్నించారు. ఇది ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు ఇట్లాంటి దుర్మార్గమైన విధానం ఉన్న బిజెపిలో బీసీ నాయకులు ఎలా చేరుతారని ఆయనే అన్నారు. కేవలం రాజకీయం డబ్బు పరుగుల కోసం తప్ప మెయిల్ చేసే విధానం ఎక్కడ ఉందని ఆలోచించాలన్నారు. బిసి ప్రధానమంత్రి అయ్యారు కానీ బీసీ కులానికి మాత్రం మోడీ మేలు చేయడం లేదని చెప్పారు. ఆ పదవిలో ఉన్నోళ్లు దేశ కుబేరు చెప్పినట్లు వినాలి తప్ప ప్రజల పట్ల సానుకూలత ఉండాలి కష్టాలు పట్ల కనికరం ఉండాలి ఆ రకంగా ప్రభుత్వ బాధ్యులు ఎమ్మెల్యేలు మంత్రులు ఏమి చేయకపోతే మాత్రం శిక్షించే కాలం వస్తుందని దగ్గర్లోనే ఉందని చెప్పారు. మోడీ అధికారంలోకి రాగానే విదేశాల్లో ఉన్న 80 కోట్ల బ్లాక్ మనీని ఒక్కొక్కరు ఖాతాలో 15 లక్షలు వేస్తానని చెప్పి తొమ్మిదేళ్లు దాటిన 15 పైసలు కూడా ఇవ్వలేదన్నారు రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి సంవత్సరం ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. అంతేకాకుండా ప్రజలు రైతు కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వ సొమ్ము అంతా కుబేరులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. లక్షల కోట్ల రూపాయలను ప్రజల సొమ్మును దోచుకుని ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్న కుబేరుడు అదానికి ఇది అరెస్టు చేయకుండా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడానికి విచారణ పేరుతో తిప్పడం చూస్తున్నామన్నారు. అందుకోసమే ప్రత్యేకించి ఒక పార్టీ పాలను నిత్యాశ రేట్లు అనిపించి పేద ప్రజలను అడ్డుస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వం నికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఎందుకు యాత్ర చేపట్టవలసి వచ్చిందా ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు ఏ ప్రభుత్వం తీసుకున్న సిపిఎం పార్టీ సహించ చదని, బిజెపికి వ్యతిరేకంగా ఉంటే బిఆర్ఎస్‌తో ఎన్నికల పొత్తు ఉంటుందని అన్నారు. జనచైతన్య యాత్రకు సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ భాష, మండల కార్యదర్శి పూర్ణ చంద్రరావు సంఘీభావం తెలిపి ప్రసంగించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినే సుదర్శన్ రావు, మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజీ రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పాలడుగు భాస్కర్, ఎం.జ్యోతి, ఎండి నర్సారెడ్డి, కొక్కరపాటి పుల్లయ్య, కే.బ్రహ్మాచారి, ముదిగొండ రాంబాబు, అన్నవరపు సత్యనారాయణ, కొండబోయిన వెంకటేశ్వర్ల, టౌన్ కమిటీ సభ్యులు కే సత్య, వాణి నిరంజన్, కాంతి, రహీమ్, తులసిరాం, రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.









## కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న

# మోడీని సాగనంపుదాం..



- మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవాలి.
- సిబిఐ ఈడి లు మోడీకి పెంపుడు కుక్కల మారాయి.
- రాష్ట్రంలో బిజెపికి ఉన్న నాలుగు స్థానాలను ఓడించడమే సిపిఐ లక్ష్యం.
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాషాయ పార్టీకి స్థానం లేదు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి.
- పాలకులకు కనువిప్పు కలిగించేందుకే ఏప్రిల్ 14 నుంచి రాష్ట్ర వ్యాపిత యాత్రలు.
- జిల్లా విస్తృత సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**శామ్, మార్చి21(కెరటం ప్రతినిధి)**

జాతి సంపదను దోచిపెడుతూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంకావాలని లిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. పాల్వంచ మండలం, జగన్నాధపురంలో మంగళవారం ముత్యాల విశ్వనాధం అధ్యక్షతన జరిగిన సిపిఐ భద్రాది కొత్తగూడెం జిల్లా విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న రైల్వే, ఎల్బీసి, బ్యాంకులు, బొగ్గు గనులు, విమానయానం వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టి దేశాన్ని దివాలా అంచుకు చేర్చారని, కార్పోరేట్ల జపం వల్లిస్తూ ప్రజలను, దేశాన్ని ఆదోగతి పాలు చేస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేశాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బంగడుపుకుంటోందని విమర్శించారు. లౌకిక, ఆర్థిక, సామాజిక రాజ్యాంగ సంస్థల విధ్వంసానికి కేంద్రం పూనుకుందని, ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూల్చివేయడమే పనిగా పెట్టుకొని రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. గడిచిన ఎనిమిదేళ్ళ కాలంలో దేశంలో ఫాసిస్టు తరహా నిర్భందాలు హెచ్చుమీరాయని అన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ వాటిపై ఉక్కుపాదం మోపుతోందని ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేయాలనే కుట్రతోనే వారిపై అవినీతి ఆరోపణలు రుద్దతూ ఈడీ, సిబీఐ, ఇన్ కంటాక్స్ సంస్థలను ఉసిగొల్పుతున్నారని, ఈ సంస్థలు మోడీకి పెంపుడు కుక్కల మారాయి విమర్శించారు. దేశ, రాష్ట్రాల ఫెడరల్ హక్కులను పరిరక్షించుకునేందుకు అన్ని శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో బిజెపికి ఉన్న నాలుగు స్థానాలను ఓడించడమే సిపిఐ లక్ష్యం అన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిజెపిని అడుగు పెట్ట నియబోమని పునరుద్ఘాటించారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధించి ఏండ్లు గడుస్తున్నా స్వరాష్ట్ర ఫలాలు పూర్తిస్థాయిలో ప్రజల దరిచేరలేదన్నారు. ప్రజల బాగోగులు పక్కనపెట్టి మోడీతో కుస్తీతోనే రాష్ట్ర ప్రభుత్వం కాలం వెల్లదీస్తోందన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటింటికి నల్లా వంటి ప్రభుత్వ హామీలు నెరవేరడం లేదని అన్నారు. దేశంలో బిజెపిని, రాష్ట్రంలో టీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, కమ్యూనిస్టు పార్టీలే ప్రత్యామ్నాయమనే ప్రజల ఆలోచనకు మరింత బలం చేకూర్చాలిన భాద్యత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీకి రెండు దశాబ్దాలనాటి వైభవాన్ని తీసుకొచ్చేందుకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి ప్రమాదకరంగా మారిన బిజెపికి వ్యతిరేకంగా 'బిజెపి కో హటావో.. దేశ్ కో బచావో..' నినాదంతో, అదేవిదంగా రాష్ట్రంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పోడు భూములు, సాగునాటి ప్రాజెక్టుల సాధన, స్కీమ్ వర్కర్ల సమస్యలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు, సంఘంటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ఏప్రిల్ 14 నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర కార్యవర్గం సభ్యులు బి.అయోధ్య మాట్లాడుతూ జిల్లా నిర్వహించ యాత్ర పాలకులకు కనువిప్పు కలిగించే విధంగా చేపట్టాలని, కేంద్ర, రాష్ట్ర పాలకుల వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిర్యాల రంగయ్య, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, సారయ్య, కల్లూరి వెంకటేశ్వర్లు, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి, ఏపూరి బ్రహ్మం, కమటం వెంకటేశ్వర్లు, %ంఎ%. సలీమ్, నరాటి ప్రసాద్, వై. శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, వై. భాస్కరావు, ఆకోజు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.








## సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**శామ్, మార్చి21(కెరటం ప్రతినిధి)**

కార్పొరేట్ ఏరియాలో వార్షిక భద్రతా వారోత్సవాలు - 2023 ను పురస్కరించుకొని కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ నందు మార్చి 13-21 వరకు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా రైటర్ బస్తి నందు మంగళవారం ఒప్పంద కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. జిఎం సివిల్ సిహెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ... ఉద్యోగులు, కార్మికులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం సైతం ఒక్కోసారి సమస్యగా మారుతుందన్నారు. సింగరేణి సంస్థలో భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సివిల్ రవికుమార్, ఒప్పంద కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








# యువత దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలి



- అన్ని రంగాలలో యువత ముందు ఉండాలి
- వివేకానంద, అబ్దుల్ కలాంల స్ఫూర్తితో అడుగులు వేయాలి
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి
- నెహ్రూ యువకేంద్ర వారి ఆధ్వర్యంలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్



**శామ్, మార్చి21(కెరటం ప్రతినిధి)**

యువత దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాలలో యువత ముందు ఉండాలని, వివేకానంద, అబ్దుల్ కలాంల స్ఫూర్తితో భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం నగరంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర వారి ఆధ్వర్యంలో జరిగిన నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సెలర్ పరమేష్, ఎస్.ఐ సయ్యద్ షాహిన్ పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ జి-20, మిషన్ లైఫ్, సిరి ధాన్యాల గురించి 640 యువతకు వివరించి యువత దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలని అన్ని రంగాలలో యువత ముందు ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా దేశాభివృద్దే ధ్యేయంగా ముందుకు నడవాలని ఆశించారు. ప్రపంచ దేశాలలో భారత దేశానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, దానికి కారణం యువత మాత్రమే అని తెలియచేసారు. వివేకానంద, అబ్దుల్ కలాంల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నెహ్రూ యువ కేంద్రం వారు చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకుని అభినందించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి అధ్యక్షత వహించగా, నెహ్రూ యువ కేంద్ర అధికారి భానుచందర్ గారు, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమల పాపయ్య ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సుధీర్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ హవిల, ఎస్ఆర్ఏఎస్ డిగ్రీ కళాశాల కొత్తగూడెం ప్రిన్సిపల్, డాక్టర్ నారాయణమ్మ, ప్రిన్సిపల్ టిబిజికెఎస్ 11మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, గౌస్ గారు,మాజిద్, దొమ్మేటి నాగేశ్వరరావు, నాగరాజు మరియు కోఆర్డినేటర్ కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, ఎస్ఆర్ఏఎస్ కళాశాల విద్యార్థులు, ప్రియదర్శిని కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వనమా కాలనీ సమస్యలు తీరేది ఎన్నడూ...!?

- వీరి గోడు తీర్చేది ఎవ్వరూ...!!??
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, మార్చి21(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ పట్టణ పరిధిలోని వనమా కాలనీలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి వనమా కాలనీని సందర్శించారు

ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో కనీస మౌళిక సదుపాయాలు కూడా లేవని కాలనీవాసులు వాపోయారు.వనమా కాలనీలో కనీసం రహదారు మంచినీరు వీధి దీపాలు లాంటి సౌకర్యాలు కంటికి కూడా కనిపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తనకు తాను అపర భగీరథుడనని,కొత్తగూడెం అభివృద్ధి ప్రధాత అంటూ బిరుదులు తగిలించుకున్న ఎమ్మెల్యే వనమాకు తన పేరు మీదనే ఉన్న వనమా కాలనీ ప్రజల సమస్యలు తెలియదా...? అని ప్రశ్నించారు.తాను వనమా కాలనీకి విచ్చేసిన వెంటనే అనేక మంది ప్రజలు తమ వద్దకు వచ్చి తమ గోడును వెళ్ళబోసుకున్నారని అన్నారు.సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించేందుకు బీఎస్పీ పార్టీ మాత్రమే ముందుండి పోరాటాలు చేస్తుందని ప్రజలు తనతో అన్నారన్నారు. ప్రజాసమస్యలపై బీఎస్పీ చేస్తున్న పోరాటాలకు మద్దతుగా మహిళలు పెద్దయెత్తున బీఎస్పి పార్టీలో చేరి మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,మాలోత్ భానుమతి, మంజు, శ్రీదేవి, శకుంతల, ప్రమీల, నిర్మల తదితరులు పాల్గొన్నారు.